690) గుండక్రియ

ప॥ అందాక వైష్ణవ మటకట కే। నిందకు బాసిన నిర్మలుడగును ॥

చ॥ పాపపురాసులు పరిహారమైతే। దీపించుహరిభక్తివొడమును।
చేపట్టి పుణ్యము చేరువలయితే। శ్రీపతిదాసులసేవే దొరకు ॥

చ॥ కొట్టగొనకు మతి గోరి పారితే। జట్టిగ హరికథ చవిగలుగు।
పట్టినజన్మము పావనమైతే। మట్టులేనితిరుమంత్రము దొరకు ॥

చ॥ గురుకటాక్షమొకకొంత సోకితే। శరణాగతి నిశ్చలమవును।
యిరవుగ శ్రీవేంకటేశ్వరు గొలిచితే। పరమపదమునకు బాత్రుండవును ॥